# పబ్లికేషన్ సంస్థ

యెన్నాళ్లైంది నిన్నుచూసి శోభనా! వీధిలోమీబోర్డు చూసిలోపలికొస్తే నువ్వు కంటబడ్డావు. నువ్వేనా యీసంస్థ నడుపుతున్నది? లోపలికొచ్చిన కోమల అడిగింది.

నేను లేకపోతే యీకుర్చీలో యెందుకుంటానూ అలా యెదురుగా కుర్చీలో కూచో వని నాతోనేనా? యేమిటదీ?

ఆఫీసురూమంతా కలయజూస్తు కోమల కుర్చీలో ఆసీను రాలైంది.

అది తరవాత చెపుతాలే. ఈసంస్థ నడవటానికి చాలా పెట్టుబడికావాలే అంతడబ్బెక్కడిది నీకూ? ఓనాడూ పాపెర్టీసర్టిఫికేట్ ప్రొడ్యూస్ చేసిన మనిషివిగదు? వింతే యెక్కడైనా తవ్వితుంటే నిధిదొరికిందా? కోమల మాటాడే పద్ధతే అంత.

ఆమనిషినే యిపుడూనూ అటువంటి సర్టిఫికేట్ యిపుడూ ప్రొడ్యూస్‌చేస్తా దానిపేరిప్పుడు ఫండ్స్ లేవని కనిబెట్టాను. ఫండ్స్ కలెక్టచేయాలి.

ఐసీ. అప్పుడప్పుడు వారపత్రికల్లో చెదురుమదురుగా పడిన నీరచనలు చదివాను పాఠకుల లేఖలూచదివాను బాగానే వ్రాస్తున్నావని తోచింది. ఆపేశావేం రచనా? బాగా పేచేశారా. ఆడబ్బుతో యీబిజినెస్ పెట్టుకున్నావా? రైటింగ్ ఆపేయలేదు పుస్తకరూపేణా తెస్తామని కొన్ని రచనలిమ్మని ఆశపెడితే ఆ ఆశకుచిక్కాను. అదే నన్నీ పబ్లికేషన్ సంస్థ లేక ప్రచురణ సంస్థ.

కుర్చీలో కూచోబెట్టింది.

అదెట్లా? నాకర్థగాలేదు. వివరించు గుంభనంగా మాట్లాడు తున్నావే,

పుస్తకమేమో రూపందాల్చింది గానీ, లోపలంతా ముద్రి రాక్షసమే. రాక్షసిలాగా వుంటే చదవలేక పోయినా అని నవ్వ టానికి ప్రయత్నించింది శోభన.

ప్రూఫ్ రీడర్ లేదేమో శసికవీల్ మీదున్నాడేమో.

శెలవూలేదు వెళ్లటమూలేదు ప్రతీ ప్రింటింగ్ సంస్థకి ప్రూఫ్ రీడరుండడుట యెంతవరకు ముద్రించబడిందో అయి వంతవరకు యెప్పటికప్పుడు నేనే ప్రూఫ్‌రీడింగ్ చేసి తప్పులు దిద్ది, మళ్లాముద్రించమని యివ్వాలిట సరేచూతామని చాలా దూరం పాదయాత్రచేసి, దిద్దియివ్వాలనిచూశా క్రమంగా కాళ్లలోజబ్బేర్పడింది బస్సుకూడా యెక్కలేకపోయినా. అటో రానూ పోనూ యాభై అడిగాడు అటోవాలా మానేశా

పోనీ తప్పొప్పుల పట్టిక అని అపుస్తకం చివరలోవేయరు

అపట్టిక మరోక చిన్నసైజు పుస్తకంగా తయారౌతుందిట కాగితాలధరవల్ల పుస్తకం వెల హెచ్చించాల్సివస్తుంది. కోమల నవ్వింది అన్నితప్పులు దోర్లాయంటున్నావా? కంపోజిటర్కి చదువురాదేమో

వచ్చు వట్టిభద్రులేట

ఇప్పుడొచ్చే పుస్తకాలన్నిటిలోనూ అచ్చు తప్పులుంటు న్నాయిలే కాస్తతగ్గేటు చూడమనకపోయినా

కాస్త, కాసిని అయితే తగ్గించవచ్చేమో అని పెదిమవిరి చింది శోభన

అన్ని తప్పులా? అని నోటిమీద చేయి వేసుకున్నాది కోమల

ఆ ఆ పుటలు వరసక్రమంలో లేవు పదాలు, అక్షరాలు, వత్తులు తల్లకిందుగా, యింకావినగలుగుతే కొన్ని పేజీ లేలేవ సలు అంటే ఒకతాపుమీద అచ్చయినమేటర్, కట్‌చేసికుట్టకపోతే జతపరచకపోతే యెనిమిది పుటలుండవు వున్నపుటలసంఖ్యలు ముందూ వెనకా యెట్లాగో కష్టపడి పుస్తకంలోకి చేరగలుగు తాయి పంక్చుయేషన్ నిల్‌పారగ్రాఫ్ విభజన జరగదు ది మాన్ అని ఒక పత్రికా విలేఖరి ఒకగ్రంథం వెలువరించింది ఇంగ్లీష్ అమెరికాలో ముద్రించబడింది అట్లేమో కొట్టొచ్చినట్టున్నది. పుస్తకం కొనబుద్ధయింది, అది ఒకప్యూర్‌రిజల్యూషనరీ మనిషి కద. ఆ రచయిత్రి. సాహిత్యం రుల్సేమీ లెక్కచేయకుండా రాసుకుపోయింది మనమే అర్థంచేసుకోవాలి అలాగే మార్క్‌ట్వేన్ అనే గొప్పరచయిత మాన్యుస్క్రిప్టు పబ్లిషర్‌కిస్తే, పంక్చు యేషనేదండీ? అనడిగాడుట పబ్లిషరు. మార్క్‌ట్వేన్ ఒక కాగితంనిండా పంక్చుయేషన్ గుర్తులు రాసి యిచ్చాడుట అదిహాస్యమనుకో. నావెర్ చదువుతుంటేనే అర్థమైపోతుంది. పంక్చుయేషనెందుకూ? అని రచయిత అయిడియా అన్న మాట బహుశా వీరి అయిడియా గూడా అదే అయివుండాలి. యింకసిరా మరీయెక్కువై అలుక్కుపోతుంది. లేదామరీ తక్కువై తెల్లసిరలాగా ప్రింట్ అవుతుంది. వదాలు ఘోరం. శాలువా అనేచోటశవాలు అనిపడింది పుటసంఖ్యమరీ కిందికి

దిగి. కొన్ని పంక్తులు చోటుచాలకయా యమౌతాయి. అని విచారంగా చూసింది శోభన

నచ్చ చెప్పి తగ్గించి బాగావేయమని మంచిగా చెప్పక పోయావా? సింపతీచూపుతూ అన్నాది కోమల.

అది ట్రైవేశా శోభనా మరింతకష్టమొచ్చింది ముద్రిత మైనంతవరకు కాగితాలు తెచ్చిముందుంచి కట్ చేసి పుటలు వరుసగా వుండేట్టు చూసుకుని కుట్టుకో అని దబ్బనం సుత్తె తెల్లమైనం ముద్దా అక్కడుంచి వెళ్లారు కన్నాలువేసి కుట్టిస్తే బైండ్‌చేయిస్తారన్న మాట క్రమంగా కట్టర్‌గూడా కొనుక్కో మన్నారు.

పోనీ చూసుకోకపోయివా. అట్టపని వారు చూసుకునే వారేమో నవ్వుదాచుకున్నది.

అది లాభసాటిగా కనిపించలేదు చాలావరకు బైండింగ్ గూడా నేనే చేయాల్సి వచ్చింది. పుస్తకరూపం తేవాల్సింది నేనే అయే పరిస్థితికొచ్చేసింది ప్రచురణ సంస్థ లాభాలు తేవ టంలేదుట, నష్టం మీదనడుస్తున్నదట, కొంతశాతం తగ్గించి సరసమైన ధరకు సంస్థ అమ్ముతారుట నారచనలు నేనేతప్పాలు లేకుండా పుస్తకరూపేణా తేవచ్చునన్నారు వారు సలహాదారు లుగావుండి, అంటే యెడ్వైజరిబోర్డు కమీషన్లుగూడా తెచ్చి పెడతారట. భయపడే అవసరం లేదు. సాహసేలక్ష్మి అని

సామెత అని పూదరపెట్టారు పేపర్‌కోటా నేనే నంపాయించాలని సూచన చేశారు.

అయ్యో పెద్దపువత్రివమే మాబావ ఒకడుండేవాడు ఆయన గొప్పనటుడు ఇలాగే మోవపోయి ఊబిలో యిరుక్కున్నాడు. డ్రమెటిక్ కంపెనీ వారాయనచేత అమెచూర్ డ్రామెటిక్‌కంపెనీ కొనిపించా రాయన చేత అది మానేజ్‌చేయటం కష్టమైంది మానేజ్‌మెంట్‌వేరూ, నటనవేరూ సరే అదివదిలేద్దాం ఇప్పుడేం చేయాలీ. నేనుగూడా కమీషనే యివ్వాలనేవచ్చానే, నా స్నేహితురాలు తనవవల పబ్లిష్ చేసే సంస్థని పట్టుకోమన్నది. తప్పులులేకండా వ్రచురించాలన్నది యేంచేద్దామంటావూ; అనిబిజినెస్ మొహం పెట్టింది కోమల.

ఈసంస్థ పైకితేవాలంటే, దీనికి పేరుతేవాలంటే, ప్రూఫ్ రీడింగ్. కంపోజింగ్, డిస్పోజింగ్, బైండింగ్, కొత్తచ్చులు కొని డిస్పోజ్‌చేయటం, పాతఅచ్చులమ్మి వేయటం, రోలర్ తయారు చేయటం, మంచిసిరా అన్నీ స్వయంగా చేయాలి లేదా దగ్గరుండి చెక్‌చేస్తూ వుండాలి స్పేర్‌పార్ట్స్ రెడీగావుంచుకోవాలి వర్కర్స్‌కి జీతాలు ఫస్టుకివ్వాలి ఇవిగాక పబ్లిసిటీ యివ్వాలి డిస్పోజింగప్పుడే జాగర్తగా డిస్పోజ్‌చేయకపోతే అక్షరాలు కలిసిపోతాయి కంపోజ్‌చేసేప్పుడు వేరే అక్షరం చేతికందటానికదే కారణం టేబిల్ వప్ప చెప్పుతామనుకో టైపింగ్

లాగానన్న మాట మనక్కావాల్సినదే చేతికందిందను కుంటాము కిరాణాషాపులోచూడూ పెసలలో శనగలుంటాయి కుంకుడు కాయల్లో వెల్లుల్లి గర్భాలుంటాయి రవ్వలో గోధుమలుంటాయి అని చెప్పుకుపోయింది శోభన.

కోమల ఉపమానం విని బాగానవ్వింది

బాగా అర్థమయేట్టు చెప్పావు శోభనా నిన్ను చూస్తే జాలివేస్తున్నది సాయపడాలని వున్నది.

తప్పకుండానూ కోమలా?

యేయే వన్లు చేయాలీ ప్రూఫ్‌రీడింగ్ చేయలేను

అక్కర్లేదు ఒకతెలుగు పట్టభద్రురాలందింది. ముందు యీసంస్థని అప్పులేనిదిగా చేయాలి ఫండ్స్ కలెక్ట్‌చేయాలి.

ముష్టియెత్తటం నాకు చేతకాదె.

నేర్చుకోవాలి మాలవీయా తర్వాత మరో గొప్పముష్టి వాడు మహాత్మా అని పొగిడారు, జాతీయవాదులు గురుదేవడం తటివాడు చెన్నై వెళ్లి. హిందూ రన్ చేసేవారిని యాచించాడట తానునడిపే శాంతీనికేతన్‌కి తగినన్ని ఫండ్సులేవట అన్నది శోభన సీరియస్‌గా కోమలనవ్వింది చాలాగొప్ప వారిని పేర్కొన్నావే శోభనా!

మరో పెద్దపని మనం రిలీజ్‌చేసిన పుస్తకాలని గ్రంథాలయాలచేత కొనిపించటం, మరోలాభం చూపుతూ సంతలో

కూరలమ్మినట్లు, ప్రదర్శన సమయంలోనూ పర్వదినాల్లోనూ,
సభలూ, సమావేశాలూ, యెవరన్నా గురుదేవులువస్తే జనం
గుమి గూడినచోటా సగం ధరకైనా మన ప్రచురణలు అమ్మి
వేయాలి, కొంతశాతం తగ్గిస్తామని కొనిపించగలగాలి దానిని
మార్కెటింగ్ అంటారు, కోమలమ్మ నవ్వింది,

అలాగే మనం ఒప్పందం రాసుకుందామా. అన్నాది

నీస్నేహితురాలు గూడా సాయపడుతుందేమో తీసుకురా
కోమలా ఒకరికిద్దరుంటే మంచిది,

అలాగే. అన్నది కోమల.

— (•) —